# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



శనివారం 09 నవంబర్ 2024


## వర్రా రవీంద్రారెడ్డి అరెస్ట్

**- మహబూబ్‌నగర్‌లో అదుపులోకి తీసుకున్న పోలీసులు - ప్రత్యేక బందోబస్తు మధ్య కడపకు తరలింపు**

**కడప క్రైం, నవంబరు 8, ప్రభాతవార్త:**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎం, డిప్యూటీ సీఎం, హోంమంత్రి అనితపై సోషల్ మీడియా వేదికగా అనుచిత పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వర్రా రవీంద్రారెడ్డిని ఎట్టకేలకు మహబూబ్‌నగర్‌లో అరెస్టు చేశారు. కడప ఇన్‌ఛార్జి ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆధ్వర్యంలో 2 ప్రత్యేక టీంలు రవీంద్రారెడ్డి కోసం 2 రోజులుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రత్యేక టీంలు ఆచూకి కోసం ప్రయత్నించగా మహబూబ్‌నగర్‌లో ఉన్నట్లు సమాచారం రావడంతో అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ప్రత్యేక పోలీసు బలగాల మధ్య రవీంద్రారెడ్డిని కడప తాలూకా పీఎస్‌కు తీసుకురానున్నారు. రవీంద్రారెడ్డి గతంలో సోషల్ మీడియా వేదికగా సీఎం, ఉపముఖ్యమంత్రి, హోంమినిస్టర్‌లపైనే కాకుండా కొంత మంది తెదేపాకు చెందిన మహిళా నాయకులు, కార్యకర్తలపై అసభ్యకరమైన పోస్టులు పెట్టినట్లు ఇతనిపై ఫిర్యాదులు ఉన్నాయి. అయితే తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకొని రాబోయే కాలంలో ఇలాంటి అనుచిత పోస్టులు పెట్టకూడదనే ఉద్దేశంతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారికి చెక్‌పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గత రెండు రోజుల క్రితం రవీంద్రారెడ్డిరెడ్డిని 41 నోటీసులు ఇచ్చి గత ఎస్పీ హర్షవర్ధన్‌రాజు నేతృత్వంలో పోలీసులు వదిలేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఎస్పీపై బదిలీ వేటు పడడంతో చిన్నచౌకు సీఐ తేజోమూర్తి సస్పెండ్ అయ్యారు. మరో ఇద్దరు సీఐలపై కూడా వేటు వేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. తాజాగా అన్నమయ్య జిల్లా ఎస్పీ గురువారం కడప జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న విషయం తెలిసిందే. 24 గంటలు గడవక ముందే రవీంద్రారెడ్డిని అరెస్టు చేయడంలో ఇబ్బందులు పడ్డ మహిళలు, తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వరి రైతులకు
# యూరియ కొరత

**దువ్వూరు, నవంబర్ 08, ప్రభాతవార్త:**

కేసీ కాలువ ఆయకట్టు ప్రాంతంలో వరి సాగు చేసిన రైతులకు ప్రస్తుతం యూరియా అవసరం ఉంది. అయితే మండలంలో యూరియా కొరత రైతులను వేధిస్తుంది. ప్రస్తుతం వరి పంటకు 3వ సారిగ యూరియా, పోటాష్ వినియోగిస్తారు. రైతు సేవా కేంద్రాల్లో కానీ ఇతర చోట్ల కానీ యూరియా లభించకపోవడంతో రైతులు వివిధ ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. కొన్ని ప్రైవేట్ దుకాణాల్లో యూరియ ఉన్న ఎక్కువ రేటు కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ అధికారులు ఈ విశయంపై స్పందించి రైతు సేవా కేంద్రాలకు యూరియా సరఫరా చేయాలని కోరుతున్నారు. ఆ దిశగా స్పందిస్తారని ఆశిద్దాం. యూరియ కొరత విశయంపై వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డిని అడుగగా సోమవారాని కళ్లా కేసీ ఆయకట్టు ప్రాంతాలైన దువ్వూరు, కానగూడూరు, యర్రబల్లె, అన్నపుసాత్ర పల్లె రైతు సేవా కేంద్రాలకు యూరియా వచ్చే విధంగా చూస్తామని పేర్కొన్నారు.

# రైతాంగానికి సాగునీరు అందేలా చూడాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి - నీటి లభ్యత, సాగునీటి వ్యవస్థ పై సమీక్ష సమావేశం**

**కడప, నవంబరు 8, ప్రభాతవార్త:**

రైతులకు సాగునీరు అందించి పంటలు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డ్ రూమ్ హాలులో జిల్లాలో నీటి లభ్యత, సాగునీటి పంపిణీ, తాగునీటి సరఫరాపై నీటిపారుదలశాఖ, వ్యవసాయ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన మ్యాప్ లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... రైతులకు అందించే సాగునీటి నిర్వహణ వ్యవస్థను పటిష్టంగా అమలు చేసి రైతులకు మేలు జరిగేలా అన్ని పంటలకు నీరు అందేలా చూడాలన్నారు. జిల్లాలోని భారీ, మధ్య, చిన్న తరహా నీటిపారుదల ప్రాజెక్టులలో ఎన్ని టీఎంసీల మేరకు నీటి నిలువ ఉన్నాయని వాటి కింద ఎంత ఆయకట్టు ఉందని సంబంధిత ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లాలో వ్యవసాయ పరిస్థితులు ఖరీఫ్, రబీ సీజన్లో ఏ పంటలు సాగు చేస్తున్నారు. వాటి ఉత్పత్తి, మార్కెటింగ్, స్టాక్ వంటి అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవోలు వ్యవసాయ, నీటిపారుదల శాఖలతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించుకుంటూ వారానికి ఒక సమావేశం నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని త్రాగునీటి వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు, ఆర్డీఓలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్, సాయి శ్రీ, ఇరిగేషన్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారులు, గ్రౌండ్ వాటర్ అధికారులు, ఆయా మండల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు



## కూటమి ప్రభుత్వంపై
# దుష్ప్రచారం చేయడం జగన్‌కు తగదు



**ప్రొద్దుటూరు నవంబర్ 8 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అధికారం చేపట్టి ఐదు నెలల కాలంలోనే ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కై నిత్యం తపిస్తున్న కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి దుష్ప్రచారని దిగడం తగదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదు నెలల కాలంలోనే ఎన్నో అత్యాచారాలు అరాచకాలు జరిగిపోతున్నట్లు ప్రజలు తప్పుదోవ పట్టిస్తూ మాట్లాడుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. నిత్యం సామాజిక మాధ్యమాలలో వైసిపి సోషల్ మీడియా ప్రతినిధులచే కూటమి ప్రభుత్వంపై చెప్పిన వాగ్దానాలు అమలు పరచడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ఎన్నో అరాచకాలు అసాంఘిక కార్యక్రమాలు వల్లనే ప్రజలు వైసీపీకి 11 సీట్లకే పరిమితం చేశారని వివరించారు కూటమి ప్రభుత్వ ఐదు నెలల పాలనలో ఇప్పటికే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని గ్రామీణ ప్రాంతాలలో సిమెంటు రోడ్ల ఏర్పాటు ప్రొద్దుటూరు రింగ్రోడ్డు ఐదు కోట్లతో అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. గత వైసిపి పాలనలో అక్రమంగా భూములు ఆక్రమించిన వాటిని గుర్తించి ఇప్పటికే సుమారు 30 ఎకరాల దాకా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. నియోజకవర్గంలో ఎవరైనా ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే సగించేది లేదని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్కు అవకాశం లేదని జోష్యం చెప్పారు. గృహ నిర్మాణ శాఖలో కూడా ఎంతో అవినీతి అక్రమాలు జరిగాయని వాటిపై కూడా పూర్తిగా విచారణ జరిపిస్తామని అన్నారు గత టిడిపి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టామని కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేశారని అన్నారు. ఇంకా కూడా మీ ప్రభుత్వానికి నాలుగేళ్ల కు పైగా సమయం ఉందని రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నారని అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆసం రఘురామిరెడ్డి ఘంటసాల వెంకటేశ్వర్లు ముక్తియారు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట అటవీ ప్రాంతంలో ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్

**కారుతో సహా 23ఎర్రచందనం దుంగలు స్వాధీనం**



**రాజంపేట అర్బన్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

రాజంపేట అటవీ ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ముగ్గురు స్మగ్లర్లను అరెస్ట్ చేసి కారుతో సహా 23 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జీ.బాలిరెడ్డి సూచనల మేరకు కడప జిల్లా టాస్క్ ఫోర్స్ సబ్ కంట్రోల్ ఆర్ఐ చిరంజీవులకు చెందిన ఆర్ఎస్ఐ పీ. నరేష్ బృందం అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలోని అటవీ ప్రాంతంలో అటవీ శాఖ సిబ్బందితో కలిసి కూంబింగ్ నిర్వహించారు. ఎస్ఆర్ పాళెం వద్ద శుక్రవారం కొంతమంది వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని హెచ్చరించి చుట్టుముట్టగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా మిగిలిన వారు పారిపోయారు. వారిలో ఇద్దరికి కడప జిల్లాకు చెందిన వారు, ఒకరిని తమిళనాడు రాణీపేట జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన వారిని, దుంగలు, కారుతో పాటు తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విచారణలో ఈ ముగ్గురు స్మగ్లర్లపై గతంలోనూ కేసులు ఉన్నట్లు గుర్తించారు. టాస్క్ ఫోర్స్ సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్యాన్సర్‌పట్ల ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలి

**బద్వేలు రూరల్, నవంబర్ 8 (ప్రభాతవార్త):**




ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంపొందించుకుని అందుకు తగిన విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తొట్టిగారిపల్లె వైద్యాధికారి వినయ్ కుమార్ పేర్కొన్నారు. క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ బద్వేలు మండలం తొట్టిగారిపల్లెలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ కు ఉచిత పరీక్షలు అందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 14వ తేదినుంచి వైద్యసిబ్బంది క్యాన్సర్‌పై ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్‌లో పలురకాలు ఉన్నాయని, వాటిలో రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ జబ్బులను గుర్తించి వారికి మెరుగైన చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే వారానికి మూడు రోజులు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు వైద్య సిబ్బందికి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్రనగర్ వైద్యాధికారి శ్రీనవాసులు, సౌమ్య, శరత్‌చంద్ర, ఏఎన్ఎం, సీహెచ్‌వోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈనెల 10వ తేదీలోపు ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూముల
# వెరిఫికేషన్ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**కడప, నవంబర్ 8, (ప్రభాతవార్త):**



ఈనెల 10వ తేదీలోపు ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూముల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాల్ లో.. ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూముల వెరిఫికేషన్ ప్రక్రియపై డిఆర్ఓ, ఆర్డీవోల సంబంధిత సెక్షన్ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూముల ధృవీకరణకు సంబంధించి జిల్లాలో పెండింగ్ లో ఉన్న అసైన్డ్, డాటెడ్, ఇనాం, షరతుగల పట్టా మొదలైన కేటగిరీలకు చెందిన భూములను రీవేరిఫికేషన్ చేయాలన్నారు. జిల్లా లోని అన్ని మండలాల్లో.. ఈ నెల 10వ తేదీలోపు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ భూముల ధ్రువీకరణ పెండింగ్ లోఉన్న మండలాలను మండలాలపై సంబందిత ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పక్కాగా తనిఖీ చేసి అవగాహన కల్పించి వేగవంతంగా పెండింగ్ ఉన్న భూముల ధృవీకరణను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం మండల స్థాయిలో తహశీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, విఆర్వోలు సంబంధిత అధికారులతో టీములుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాలోని ఎస్.మైదుకూరు మండలాన్ని.. ఫ్రీ హోల్డ్ ల్యాండ్స్ రివెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహణకు పైలెట్ మండలంగా గుర్తించడం జరిగిందన్నారు. పెండింగ్ ఉన్న మండలాలలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ విషయమై ప్రత్యేక సారించాలని, పెండింగ్ ఉన్న మండలాల నుంచి నివేదిక అందించేలా చూడాలని డిఆర్ఓ, ఆర్డీవోలను ఆదేశించారు. ఇందులో తహసిల్దార్లకు ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ శ్రీనివాసులు, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్ర మోహన్, భానుశ్రీ లతోపాటు కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్, డేటెడ్ ల్యాండ్ డిటీలు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ బైక్ దొంగల అరెస్టు

**రూ.25 లక్షల విలువైన 25 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**



**ఎర్రగుంట్ల నవంబర్ 08 ప్రభాతవార్త**

కష్టపడకుండా వచ్చే డబ్బు కోసం ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తూ వాటిని విక్రయించగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్న నలుగురు యువకులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు రూ. 25 లక్షలు విలువైన 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నరేష్ బాబు తెలిపారు .శుక్రవారంస్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రొద్దుటూరు, గుత్తి, గుంతకల్, డోన్, విజయవాడ, ధర్మవరం కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల్లో రైల్వే స్టేషన్ బస్టాండ్ షాపింగ్ మాల్ హాస్పిటల్స్ పార్కింగ్ ప్రదేశాలలో నిలిపి ఉన్న ఖరీదైన ద్విచక్ర వాహనాలను సుమారు ఏడాదికాలంగా వరుసగా చోరీలు చేశారని అన్నారు. గురివి రెడ్డి (నంద్యాల జిల్లా), షేక్ చిన్న హాజీ భాష (నంద్యాల జిల్లా) షేక్ ఇమామ్ హుసేన్ (అనంతపురం జిల్లా) బొడ్డు బోయిన నాగేష్ (నంద్యాల జిల్లా) ప్రొద్దుటూరు రోడ్డు లోని రామాంజనే య పురం గ్రామ జంక్షన్ వద్ద ఎస్సై నాగ మురళి సిబ్బందితో కలిసి అరెస్టు చేసినట్లు తెలిపారు. దొంగలను పట్టుకుని మోటార్ సైకిల్ వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో కృషిచేసిన సీఐ నరేష్ బాబును ఎస్ఐ నాగ మురళి లతోపాటు సిబ్బందిని జిల్లా ఎస్పీ జమ్మలమడుగు డిఎస్పీలు అభినందించారు.

## టిడిపి శ్రేణులు పార్టీ సభ్యత్వంలో భాగస్వామ్యం కావాలి

**టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు పిలుపు**



**రాజంపేట అర్బన్, నవంబర్ 08, ప్రభాతవార్త:**

టిడిపి శ్రేణులు పార్టీ సభ్యత్వంలో భాగస్వామ్యం కావాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే కలిగే ప్రయోజనాలను నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించి వారిని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా చేర్పించాలని టిడిపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం స్థానిక పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సభ్యత్వ నమోదుపై ప్రత్యేక సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ పార్టీకి లేనంత బలం తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు. అలాంటి పార్టీలో సభ్యత్వం తీసుకుంటే 5లక్షల ప్రమాద భీమాతో పాటు అనేకమంది నాయకులు, కార్యకర్తల అండదండలు ప్రతి టిడిపి కుటుంబ సభ్యులకు దక్కుతాయని ఆయన తెలియజేశారు. సభ్యత్వం తీసుకున్న వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భవిష్యత్తులో వారికి మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఇదే విశయాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లి రాజంపేట వ్యాప్తంగా భారీ ఎత్తున సభ్యత్వ నమోదు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందలూరు, వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, భానుగోపాల్ రాజు, మాజీ కల్లుగీత కార్మిక రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణు గోపాల్, క్లస్టర్ ఇంచార్జు పసుపులేటి ప్రవీణ్‌కుమార్, కొల్లి రెడ్డయ్య, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రమణ్యం నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబుబకర్, మైనారిటి సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.కె కరీమ్, శవనవారి పల్లె సర్పంచ్ కోటయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభకు హాజరు కాని ప్రజలు

**: ఒక్క దరఖాస్తు కూడా అధికారులకు అందని వైనం**

**గోపవరం, నవంబర్ 8 (ప్రభాతవార్త):**

మండలంలోని పీపీకుంట వద్ద తాత్కాలిక గుడిసెలు వేసుకుని నివాసముంటున్న వారి నుంచి దరఖాస్తులు కోరుతూ పీపీకుంట లోని ఎంపీయూపీ పాఠశాల ప్రాంగణంలో తహశీల్దారు మరియు ప్రజాప్రతినిధుల సమక్షంలో శుక్రవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు ఈ గ్రామ సభ నిర్వహించారు. గుడిసెలు వేసుకుని ఇంటి స్థల అర్హతలను నిర్ధారించేందుకు ఈ గ్రామ సభ నిర్వహించగా ఒక్క దరఖాస్తు రాకపోవడంతో అధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇన్ని గుడిసెలలో ఒక్క అర్హుడు కూడా లేరా అని ప్రజాప్రతినిదులు పేర్కొన్నారు. అర్హులైన గుడిసెవాసుల కోసం నిర్వహించిన గ్రామ సభ నిర్వహించినప్పటి ఏ ఒక్క గుడిసెవాసి స్పందించకపోవడం గమనార్హం. ఈ గ్రామసభలో ఆర్ఐ, గ్రామ రెవెన్యూ అధికారి , గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పడకేసిన పారిశుద్ధ్యం



**రాజంపేట,నవంబర్ 08,ప్రభాత వార్త :**

రాజంపేట పట్టణంలో పారిశుద్ధ్యం పడకేసింది. పట్టణ ప్రజలకు అటు చూస్తే చెత్త కుప్పలు ఇటు చూస్తే మురుగు నీటి కాలువలు దుర్వాసన వెదజల్లుతూ కంపు కొదుతున్నాయి. ఇళ్లలో నుంచి ప్రజలు రోడ్ల పైకి రావాంటే ముక్కులు మూసుకొని కంపు బాబు కంపు అంటూ పరుగులు తీసే పరిస్థితి చెత్త కుప్పలు మురుగునీటి కాలువలు ప్రజలకే కాదు అటు సబ్ కలెక్టర్ కార్యాలయానికి, ఇటు మున్సిపల్ కార్యాలయానికి సమీపంలోని దర్శనమిస్తుండడం గమనార్హం. ప్రధానాధికారులు ఉన్న చోటే పారిశుదనద్యం పడకేసి పట్టణ ప్రాంతంలోని ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగించడమే కాకుండా అసౌకర్యాలకు కారణమై అపరిశుభ్రతతో ప్రజలు అనారోగ్యం పాలు కాగ తప్పడం లేదు. అత్యదికంగా జనాలు తిరిగే మసీదులకు వెళ్లే ఎగువ గడ్డలోని చెర్చి వీధిలో చెత్త కుప్పలు కుళ్లి దుర్వాసన కొడుతూ పడకేసి ఉన్నాయి. ఈ చెత్త కుప్పల్లో కుళ్లిన ఆహార పదార్థాలు పగిలిన గాజు సీసా ఒప్పులు ఉండడంతో ఆ దారిన వెళ్లే వాహనాల టైర్లకే కాకుండా ప్రజల కాళ్లల్లో కూడా దిగబడి ఇబ్బంది పెడుతున్నట్లు ఆ వీధిలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే కడప, రేణిగుంట వెళ్లే ప్రధాన రహదారిలో ఎళ్లవేళలా ప్రజలు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు అధికంగా తిరుగుతుంటారు. ఇరుపైపులా వ్యాపార దుఖాణాలు, పెద్ద పెద్ద షాపులు నివాసాలున్న ముందరే ఈ మురికి నీరు చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. ఈ మురికి నీటిలో దోమలు, క్రిమికీటకాలు అధికంగా ఉండి ప్రజలపై వాలి వారిని విష జ్వరాలకు గురి చేస్తున్నాయి. చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఉన్న సాగునీటి కుంటలు, చెరువులు అయినా నీరు లేక ఎండిపోయాయేమో కానీ రాజంపేట పట్టణంలోని ప్రధాన రహదారైన నడిబొడ్డులో ఈ మురుగు నీరు ఎండిన దాఖలాలు లేవు, వాటిపై బండలు కట్టి మురిగిని ప్రవహింప జేసే మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోనట్లే తెలుస్తోంది. పందుల రూపంలోనూ, ప్రభుత్వ పరంగానూ కోట్ల రూపాయల ఆదాయం వస్తే, ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేయించిన అక్రమ ఆదాయం కూడా మున్సిపాలిటీ వారికి అధికంగానే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పట్టణ ప్రాంతంలో పారిశుద్ధ్యం పడకేసి ఏ విధిలో చూసినా చెత్త కుప్పలు, మురికినీటి కాల్వలే ప్రజలకు దుర్వాసన వెదజల్లుతూ పలు వ్యాధులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకోకుండా పారిశుద్ధ్యం చేపట్టి వ్యాధుల బారినుండి కాపాడాలని తెలుపుతున్నారు.



## విద్యార్థికి మానవత చేయూత

పీలేరు, నవంబరు 08 ప్రభాతవార్తః



దాతత్వం చాటుకుని విద్యార్థికి చేయూత అందించిన మానవత సంస్థ వివరాలు మండలంలోని బాలంవారిపల్లె పంచాయతీ తువ్వకుంటపల్లె గ్రామంలో నివాసం ఉంటున్న తెల్లావుల కష్ణయ్య కుమారుడు దేవేంద్ర కరెంట్‌షాక్‌తో రెండు చేతులు, కాళ్లు పోగొట్టుకున్న నేపథ్యంలో వారికి పీలేరు మానవతా సంస్థ తన వంతు సాయంగా రూ.5 వేలు అందజేయడం జరిగింది. అలాగే రామచంద్ర రూ.1116, రాచపల్లి కష్ణమూర్తి రూ.1000, వంతున అందజేశారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి సురేష్, జగన్‌మోహన్, కష్ణమూర్తి, పోతం శెట్టి రమేష్, రహత్‌బాసా, రమణా, సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో వద్దుడు..

పీలేరు, నవంబరు 08ప్రభాతవార్తః

రైలు ప్రమాదం వద్దుడు మతిచెందిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం తిరుపతి- గుంతకల్ వెళ్లే రైలు ఓ మతదేహాన్ని ఈడ్చుకుంటూ పీలేరు పట్టణం మదనపల్లెలోని రైల్వే గేటు వద్ద జారవిడిచి వెళ్లింది. ఈ ప్రమాదం పద్మావతీనగర్ కట్టుకాలువ వీధి మద్యలో రైల్వే ట్రాక్ వద్ద జరిగినట్టు రైల్వే పోలీసులు గుర్తించారు. అక్కడ ట్రాక్ దాటుతుండగా ప్రమాదం జరిగిందా... లేదా ఆత్మహత్యకు పాల్పడ్డాడా.. అనేకోనంలో విచారిస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మతి చెందిన వద్దుడు రైలు ప్రమాదం దాటికి శరీర భాగాలు వేరుపడి గుర్తుపట్టలేని స్తితికి చేరుకుంది. ఈమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## కూలి కుటుంబానికి ఆర్థిక సాయం

పీలేరు, నవంబరు 08ప్రభాతవార్తః



మేస్త్రీ కూలి ఇబ్రహీం కుటుంబానికి పీలేరు బహుజన బిల్డింగ్ వర్కర్సు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేసినట్లు బహుజన బిల్డింగ్ వర్కర్సు అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు బలరాం, జిల్లా సెక్రటరీ ప్రభాకర్‌రాజులు తెలిపారు. ఈనెల 4వ తేదీ పట్టణంలోని మోడల్ కాలనీకి చెందిన మేస్త్రీ కూలి ఇబ్రహీం బిల్డింగ్ నిర్మాణ పని చేస్తూ ప్రమాదవశాత్తు మూడవ అంతస్తుపై నుంచి కిందపడి మతి చెందిన సంఘటన పాఠకులకు విధితమే, ఈమేరకు పీలేరు బహుజన బిల్డింగ్ వర్కర్సు అసోసియేషన్ తరపున అందరూ సంయుక్తంగా రూ.30వేలు ఆర్థిక సాయం మతుడు ఇబ్రహీం కుటుంబానికి గురువారం వారి నివాసం వద్ద యూనియన్ తరపున ఆకుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈసందర్భంగా బలరామ్ , ప్రభాకర్ రాజులు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు తప్పనిసరిగా కార్మిక గుర్తింపు కార్డును తీసుకోవాలని గతంలో తీసుకున్నవారు క్రమం తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలని తెలియజేశారు. ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ పథకాలను ఆకుటుంబం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా మెంబర్ మస్తాన్, ఎమ్మార్పీయస్ నాయకులు గండికోట వెంకటేష్, అసోసియేషన్ నాయకులు షణ్ముగం, సయ్యద్‌షావలి, మస్తాన్, కరీముల్లా, మతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సన్నాహ శిబిరానికి ఎంపిక

పీలేరు, నవంబరు 08 ప్రభాతవార్తః



స్థానిక ఎస్‌జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విదార్థి వి.బాలాజీ ఢిల్లీ గణతంత్ర దినోత్సవ సన్నాహక శిబిరానికి ఎంపికైనట్లు తెలిపారు. స్థానిక ఎస్‌జీ విద్యార్థి వి.బాలాజీ ఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ సన్నాహ శిబిరానికి ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి అభినందనలు తెలిపారు. బాలాజీ ఈశిబిరంలో శిక్షణ పొందడం ద్వారా క్రమశిక్షణ, దేశసేవ, జాతీయ సేవల పట్ల మరింత అవగాహన పెరుగుతుందని తద్వారా కళాశాలకు గర్వకారణంగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ శిబిరం నవంబరు 17 నుంచి 26వరకు సికింద్రాబాద్‌లో జరగనుంది. ఈశిబిరంలో పాల్గొనేందుకు బాలాజీకి అవకాశం దక్కడం విశేషం, కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ మాలేపాటి వెంకటరమణయ్య ఇతర అధ్యాపకులు వి.బాలాజీకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థి బాలాజీ పొందడం పట్ల కళాశాల విద్యార్థులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

### ఆరోపణలు చేయడం విడ్డురంగా ఉంది :ఎంపిటిసి నాగులయ్య

వీరబల్లి, నవంబర్08, ప్రభాతవార్త :



టిడిపి నాయకులు తనపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని వంగిమల్ల డి రాచపల్లి ఎంపీటీసీ నాగులయ్య తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గురువారం డి.రాచాపల్లి పంచాయతీలో ప్రారంభించిన సిమింట్ రోడ్డు ప్రారంభంలో తాను అధికారుల పిలుపు మేరకు పాల్గొంటే తనపై టిడిపి నాయకులు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కోవర్టు రాజకీయాలు తనకు చేతకాదనీ, ఆరోపణ చేసిన వారే రాయచోటికి వెళ్లి టిడిపి నాయకులతో చర్చలు జరిపిన మీరు నన్ను అవహేళన చేస్తే ఊరుకునే పరిస్థితి లేదని తెలిపారు.

## దాతల సహకారంతో ఆలయల అభివృద్ధి పనులు

సుండుపల్లె, నవంబర్08, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ విరూపాక్ష శివాలయం,శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం,శ్రీ చెన్నకేశవస్వామి, దేవాలయాల ప్రాంగణంలో దాతల సహకారంతో సిమెంట్ కాంక్రీట్ పనులు, ఆలయ ప్రాంగణంలో బండలు ఫ్యాన్లు, ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు గోవింద మాలదారులు, అయ్యప్ప మాలదారులకు వసతులను కల్పించి ఆలయాన్ని నిర్వాహకులు అభివృద్ధి పథంలో నడపడం సంతోషదాయకమని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు, రేపు బూతుస్థాయి
# ఓటర్ల చేర్పులు, మార్పులు

నిమ్మనపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త :



నిమ్మనపల్లె మండలంలో శని, ఆది వారల్లో బూతుల లెవల్స్‌లో ఓటర్ల చేర్పులు, మార్పులు చేపడుతామని తహశీల్దార్ ధనాంజనేయులు నేడొక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా గ్రామాల్లో కాపురాలు లేనివారు, మృతి చెందినవారి ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తారని ఎవరైనా 18ఏళ్ళు నిండిన వారు నూతనంగా ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామ్‌ప్రసాద్, ఆర్ఐ అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్లు ఓటును నమోదు చేసుకోవాలి

ఓబులవారిపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఓటు లేని వ్యక్తులకు నూతన ఓటు నమోదు చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తహసీల్దారు శ్రీధర్‌రావు సూచించారు. శనివారం ఆది వారం ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని ఓటు లేని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా వారి వారి పోలింగ్ బూతులు వద్ద బీఎల్‌ఓలకు 6, 7 మరియు 8 ఫారంలలో వారి వివరాలు నమోదు చేసి ఇవ్వాలని అలాగే తప్పులు ఉన్న వాటిని సవరించుకునే వీలు ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు.

## వైసీపీ పాలనలో
## సోషల్ మీడియా కార్యకర్తలపై అనేక దాడులు

- ముస్లిం మైనార్టీ కడప పార్లమెంటు అధ్యక్షుడు ఖాదర్‌బాషా

కమలాపురం, నవంబరు 8, ప్రభాతవార్త:



గత వైసీపీ పాలనలోనే సోషల్ మీడియా కార్యకర్తలపై దాడులు ఎక్కువ జరిగాయని అవి మరిచి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉంటే ఏమనాలో అర్థం కావడం లేదని మైనార్టీ కడప పార్లమెంటు అధ్యక్షుడు ఖాదర్‌బాషా తెలిపారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను దొంగైతే పొరుగు నమ్మదన్నట్లు వైసీపీ దొంగైతే జగన్ మాట్లాడే మాటలు అలా ఉన్నాయన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మీరు చేసిన తప్పులు సోషల్ మీడియాలో పోస్టు చేసినా అన్యాయం అని ప్రశ్నించిన వెంటనే పోలీసులతో అరెస్టులు చేయించడం, లేదా దాడులు చేయించడం ఇలా మీకు నచ్చినట్లుగా పోలీసులు వ్యవస్థని మార్చుకొని తెదేపా నాయకులను, కార్యకర్తలను ఎన్ని రకాలుగా చిత్రహింసలకు గురి చేశారో రాష్ట్ర ప్రజలు ఎవరూ మరిచిపోలేదన్నారు. గతంలో మాజీ సీఎం అయిన చంద్రబాబు, లోకేష్ కుటుంబ సభ్యులను కూడా చూడకుండా ఎన్ని అసభ్యకర పోస్టులు పెట్టారో, అలాగే డిప్యూటీ సీఎం పవన్‌పై, హోంమంత్రి అనిత మీద చేసిన వ్యాఖ్యలు మరిచిపోయారా అని గుర్తు చేశారు. ఏపీని సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కమలాపురం నియోజకవర్గంలో తెదేపా కార్యకర్తలు వైసీపీ జగన్ చేసే తప్పులను సోషల్ మీడియాలో పోస్టు చేయగానే పోలీసులతో కేసులు పెట్టించడం ఫోన్ చేయించి బెదిరించడం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో దుర్మార్గమైన చర్యలు ఉన్నాయన్నారు. ఆడవారి మీద అసభ్యకర పోస్టులు చేసే వారిని, హత్యలు, దోపిడీలు, దాడులు చేసే వారికి మీ పార్టీ ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. తెదేపా తప్పులు చేసిన వారిని శిక్షిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు, దాడులు చేస్తున్నారని మీడియా ముందు అసత్య ప్రచారం చేయడం మంచిది కాదని మరోసారి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప మండలాధ్యక్షుడు లోమడ వాసుదేవరెడ్డి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మల్లేశ్వరుడు, పాచికలపాడు శేషారెడ్డి, కంచెన్నగారిపల్లె జగన్‌మోహన్‌రెడ్డి, గంగవరం రామిరెడ్డి, నల్లింగాయపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపంచాయతీ ఈవోతో పంచాయతీకి మహర్ధశ

కలికిరి, నవంబరు 8, ప్రభాతవార్త:



కలికిరి మేజర్ పంచాయతీ ఈవోగా ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఈవో కార్యదర్శి జి.అశోక్‌తో కలికిరి మేజర్ పంచాయతీకి మహర్ధశ లభించింది. గతంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఉన్నప్పుడు పంచాయతీలో అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టి వీధిలైట్లు, పారిశుధ్య చర్యలు జరిగాయి. కానీ మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డివారిప్రతాప్‌కుమార్‌రెడ్డి మృతి చెందడంతో గత కొద్ది నెలలుగా మేజర్ పంచాయతీలో అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా పట్టించుకునే వారు లేరు. దీంతో ఇటీవల ఈవోగా బాద్యతలు చేపట్టిన అశోక్ కలికిరి మేజర్ పంచాయతీపై ప్రత్యేక దృష్టి పెట్టి అలాగే కలికిరి పంచాయతీ సర్పంచ్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ ఎల్లయ్యను సమన్వయం చేసుకొని అభివృద్ధిపనులు ముమ్మరంగా చేపట్టారు. కలికిరి 4 రోడ్ల కూడలిలో విద్యుత్తు లైట్లు వెలగక స్థానికులు ఇబ్బందులు పడేవారు. గ్రహించిన అశోక్ కలికిరి క్రాస్‌లో విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేశారు. కలికిరి పంచాయతీ మొత్తం ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా తమ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఈవోను ప్రభాతవార్త పలకరించగా అభివృద్ధి పనులు పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేవాలతో పంచాయతీని మరింత అభివృద్ధి పయనంలో నడిపిస్తామని ఈవో పేర్కొన్నారు.

## రుణాలు డ్వాక్రా సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి

కలికిరి, నవంబరు 8, ప్రభాతవార్త:



మండలంలోని పంచాయతీ డ్రాక్రా సభ్యులు ప్రభుత్వం అందజేస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏబీఎం దేవసేన తెలిపారు. అర్హత కలిగిన ఎస్సీ, ఎసహెచ్‌జీ సంఘ సభ్యులకు జీవనోపాధులు కల్పించుటకు ఏపీ షెడ్యూల్డ్ కుల కోఆపరేటీవ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదక యోజన పథకం ద్వారా రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకు గరిష్టంగా సబ్సిడీ వంద శాతం వాటా ధనంతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

## రూ.10 నాణేలు చట్టబద్ధమైనవే..

కలికిరి, నవంబరు 8, ప్రభాతవార్త:



రూ.10 నాణేలు రోజు వారి లావాదేవీలకు ఉపయోగించవచ్చని కలికిరి బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ శాఖ నిర్వహణ అధికారులు ప్రకాష్ రాథోడ్,సిద్దయ్య తెలిపారు. తమ ఖాతాదారులు ఈ నాణేలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఈ నాణేలను లావాదేవీలకు చలామణి చేయవచ్చని రూ.10 నోటు కంటే నాణెం ఎక్కువ కాలం మన్నికతో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయక శాఖ నిర్వహణాధికారి చంద్ర, వినియోగదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో నైపుణ్యత సదస్సు

మదనపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులు పాటు నైపుణ్య సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు తెలిపారు. శుక్రవారం నైపుణ్య సదస్సులో భాగంగా అంటినాడిజైన్ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు స్కిల్ నైపుణ్యత పెంపొందించుకుంటే ఉద్యోగాలు సులభతరంగా సంపాదించుకోవచ్చునన్నారు. యాంటినా డిజైన్‌యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిధిగా హాజరైన మైక్రోస్ట్రిప్ యాంటినస్ కమ్యూనికేషన్స్ ఎన్.బుజ్జిబాబు పలు విషయాలపై విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ కెవి.వరప్రసాద్, డాక్టర్ గంగాదర్‌రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న దృశ్యం

## రైతులు మినహా అందరూ పన్ను చెల్లించాల్సిందే : ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త :



పట్టణంలో కూరగాయలు విక్రయించే రైతుకు మినహా అందరూ మున్సిపల్ గేట్‌కు సంబంధించి పన్ను చెల్లించాల్సిందేనని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సూచించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తోపుడు బండ్లపై స్థిరంగా షాపులు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్న వారు ట్యాక్సులు చెల్లించడం తప్పదని తెలిపారు. పేద రైతులు, తలపై బుట్టలు పెట్టుకొని అమ్ముకునేవారికి మాత్రమే గేటు మినహాయింపు చేయడం జరిగిందన్నారు. మిగిలిన వారు తప్పక మున్సిపల్ గేటు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. మున్సిపల్ గేటు వసూలుపై ఎలాంటి సందేహం లేదన్నారు. కేవలం రైతులకు మాత్రమే పన్ను మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. మున్సిపల్ గెజిట్ ప్రకారం ప్రతి ఒక్కరూ గేటు పన్ను చెల్లించాలని తెలిపారు. తోపుడుబండ్లపై స్థిరంగా షాపులు ఏర్పాటు చేసుకొన్న వారు పన్నులు చెల్లించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్, జేసిబి మధుసూదన్‌రెడ్డి, జీవి.నాయుడు, కౌన్సిలర్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు సంస్థకు 14 సీట్లు వాహనం బహుకరణ

మదనపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త :



వాహనం బహుకరిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాల సంస్థకు 14సీట్లు కలిగిన వాహనాన్ని ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ వారు ఉచితంగా బహుకరించారు. శుక్రవారం వెలుగు సంస్థకు ఏపి, తెలంగాణ రాష్ట్ర ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ డిప్యూటి జనరల్ మేనేజర్ కైలాస్‌ఖాన్ సందర్శించారు. ఈసందర్భంగా వారికి వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయమోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ డిప్యూటి జనరల్ మేనేజర్ మాట్లాడుతూ వృద్దులకు, దివ్యాంగులకు వెలుగుసంస్థ యాజమాన్యం చేపడుతున్న సేవలు అమోఘమన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాము కాని ఇలాంటి విశిష్టమైన సంస్థ ఎక్కడా లేదన్నారు. అనంతరం మానవతా స్వచ్ఛంద సంస్థ అధినేత క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీనాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోండి



తంబళ్లపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అనంతరం వ్యాధిని నయం చేసుకోవడానికి సహకరించాలని ఇందుకు ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్ష చేయించుకోవాలని ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి సూచించారు. శనివారం తంబళ్లపల్లె మండల కేంద్రంలో కోసువారిపల్లె మెడికల్ ఆఫీసర్ మునికుమార్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, వైద్యసిబ్బంది, విద్యార్థులు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోండనే నినాదంపై తంబళ్లపల్లె పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి క్రాస్‌రోడ్డులో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండలంలోని 15 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్ష చేయించుకొని ఒకవేళ నిర్ధారణ అయితే స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యమన్నారు. అవగాహన ర్యాలీలో ఏవో థామస్ రాజా, ఈవో ఆర్‌డీ దిలీప్‌కుమార్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, మేల్ వర్కర్ కృష్ణ నాయక్, టీడీపీ నాయకులు పురుషోత్తం, ఆనంద్, శ్రీనివాసులు, వైద్యసిబ్బంది, ఐటీఐ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద రోగులకు సాయం చేస్తూ..



**30 ఎముకలు విరిగి. 25 సర్జరీలు అయ్యాక .. ! చదువులో ఆటపాటల్లో మహా చురుకు.. వైద్యురాలు కావాలని కలలు కంది..ఎంబిబిఎస్ సీటూ సంపాదించుకుంది. హాయిగా సాగిపోతోన్న ప్రయాణంలో అతి పెద్ద కుదుపు. ఓ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు.. ముప్పైకి పైగా విరిగిన ఎముకలు.. వాటిని బాగు చేయడానికి 25 శస్త్ర చికిత్సలు.. ఇంకొకరెవైనా జీవితంపై ఆశల్ని వదిలేసుకునేవారే. కానీ, అహ్మదాబాద్ కి చెందిన సాక్షి మహేశ్వరి సంకల్పం మాత్రం చెక్కు చెదరలేదు. బాధల్ని పంటిబిగువునే భరించింది. ఆర్థోపెడిక్**

డాక్టర్‌గా స్థిరపడి లక్ష్యాన్ని నెరవేర్చుకుంది. అది 2016 డిసెంబరు 30..కర్ణాటకలోని మణిపాల్‌లోని కస్తూర్బా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ రెండో ఏడాది చదువుతున్న సాక్షి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రోజు. పరీక్షలైపోయి పోయాయన్న సంతోసంతో పార్టీ చేసుకుని తిరిగి వస్తోన్న ఆమె వాహనానికి యాక్సిడెంట్ అయ్యింది. కాళ్లూ, చేతులూ, వేళ్లూ, కీళ్లు.. ఇల్లా ఒంట్లో ముప్పైకి పైగా ఎముకలు విరిగి పోయాయి.

తలకూ బలమైన గాయాలయ్యాయి. అందుకే, సర్జరీ చేసినా బతికే అవకాశం కేవలం పదిశాతమే అన్నారు వైద్యులు. ఇరవై రోజు పాటు లోకం తెలియకుండా ఐసియూలోనే ఉంది. ఆపై గదికి మార్చారు. అసలు తనకేం జరిగిందో అమెకే మాత్రం గుర్తు లేదు.



ఆరునెలలు వైద్యుల పర్యవేక్షణలోనే ఉండాలన్నారు. కాస్త కోలుకున్నాక మరిన్ని సర్జరీలు చేయాల్సి ఉంటుందని చెప్పారు.

**ఆశ వదులుకోకూడదనుకుంది..** ఒక దశలో నా పని ఇక అయిపోయిందని అనుకున్నా. కానీ,అదే తలుచుకుంటూ బాధపడటం వల్ల ఎలాంటి లాభం ఉండదు కదా! అందుకే నా తలరాతను నేనే మార్చుకోవాలనుకున్నా. అందరూ చదువుకి కొంత విరామం ఇస్తే మేలన్నారు. కానీ నేను మాత్రం కాలేజీకి వెళ్లడమే సరైన మార్గం అనుకున్నా అని చెప్పుకొచ్చింది సాక్షి. నాలుగడుగులు కూడా వేయలేని స్థితిలో వాకర్‌తోనే కళాశాలకు వెళ్లేది. పట్టుకుని గంట కూడా కూర్చోలేకపోయినా బాధని పంటిబిగువున భరిస్తూ పాఠాలు వినడం ఆరంభించింది. ఆ మధ్యలోనే ఆర్థోపెడిక్, ప్లాస్టిక్, న్యూరో.. ఇలా పలు రకాల సర్జలూ చేయించుకుంటూ ఉండేది. కాలం గడిచింది. పరీక్షల సమయం వచ్చింది. కానీ, తనేమో కనీసం వేల్లనూ కదపలేకపోతోంది. మూడు గంటలపాటు పరీక్ష హాలులో కూర్చోవడమూ సాక్షికీ కష్టమే. అయినా వెనక్కి తగ్గలేదు. నాలుగు దిండ్లను ఒత్తుగా పెట్టుకుని స్క్రైబర్ సాయంతో ఎగ్జామ్స్ రాసింది డిస్టింక్షన్‌లో పాసై అందరితో ఔరా అనిపించింది.

**ఆర్థోపెడిక్ డాక్టరుగా...** మూడో ఏడాదికొచ్చేసరికి నెమ్మదిగా అడుగులు వేయడం ఆరంభించింది సాక్షి. మెడిటేషన్, ఫిజియోథెరపీ క్లాసులకు హాజరవుతూనే క్రమంగా శక్తిని పుంజుకోవడం మొదలుపెట్టింది. అడుగులు వేగాన్ని పెంచుకోవడంతో పాటు మెటల్ ప్లేట్లూ, స్క్రూలు ఉన్న మారథాన్‌లకూ హాజరైంది. ఇది గెలుపోటముల కోసంకాదు.. నన్ను నేను ఉత్సాహ పరచుకోవడానికి మాత్రమే. నాకు మద్దతుగా నాకుటుంబమూ మారథాన్‌లో పాల్గొంది. అంటుంది. సాక్షి. మనిపాల్‌లో ఎంబిబిఎస్ అయ్యాక అహ్మదాబాద్ లోని బిజె మెడకల్ కాలేజీ నుంచి ఎంఎస్ ఆర్థోపెడిక్ సర్జరీని అభ్యసించింది. ప్రస్తుత్తం ఆమె అహ్మదాబాద్ లోని సివిల్ ఆసుపత్రిలో సీనియర్ రెసిడెంట్ డాక్టర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. నిరుపేద రోగులకు శస్త్రచికిత్సలు ఆలస్యం కాకుండా ఉండేందుకు అవసమైన ఆర్థిక సాయాన్ని అందిసూత్త తన వంతు కృషి చేస్తోంది.

















ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ సందర్భంగా స్థానిక డీఎస్ఏ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారుడీఎస్ఏ స్టేడియంలోర్యాలీకు ఏర్పాటు చేసిన అన్ని సెక్షన్ల ను కలియతిరిగి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు చేపట్టాల్సిన చర్యలపై ఆయన పలు సూచనలు ఇచ్చారురిక్రూట్మెంట్ ర్యాలీ వివరాలను, ఏర్పాట్లను రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నన్ పునీత్ కుమార్ కలెక్టర్‌కు వివరించారు నవంబర్ 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు కడప డిఎస్ఏ స్టేడియంలో నిర్వహించనున్న అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీలో రాష్ట్రంలోని కర్నూలు, శ్రీశిళీలి నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన అభ్యర్థులు హాజరు కానున్నారుఈ కార్యక్రమంలో రిక్రూట్మెంట్ మెడికల్ ఆఫీసర్ మేజర్ అమర్ దీప్ కుమార్, కడప ఆర్డీవో జాన్ ఇర్వీన్, మునిసిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, తహశీల్దార్ నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## విద్యను అందించే కార్యక్రమము ఉల్లాస్




**మైదుకూరు, నవంబర్ 08, ప్రభాతవార్త:**
మైదుకూరు మండల వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీధర్ నాయుడు అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సం,, పైబడిన ఎస్ హెచ్ జి సభ్యులకు విద్యను అందించే కార్యక్రమము ఉల్లాస్ అన్నారు.10 మంది ఒక బ్యాచ్‌గా నిర్ణయించి వారికి ఆర్థిక అక్షరాస్యత, న్యాయ అక్షరాస్యత, సంఖ్యలు, డిజిటల్ అక్షరాస్యతను 6నెలలు లేదా 200 గంటలలో బోధిస్తామని, దీని కొరకు అంగన్ వాడి కేంద్రాలు ఉపయోగించాలని తెలిపారు.

### మరమ్మత్తులు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ముద్దనూరు, నవంబర్ 08, ప్రభాతవార్త:**
ముద్దనూరు మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తులు కారణంగా శనివారం నాడు ముద్దనూరు మండలం అంతా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ముద్దనూరు ఏఈ రాజావర్మ తెలిపారు. అంతరాయాన్ని గమనించి మండలములోని ప్రజలందరూ సహ కరించాల్సిందిగా వారు కోరారు.

## ముద్దనూరు పట్టణంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**ముద్దనూరు. నవంబర్ 08. ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని సుచరిత నర్సింగ్ హోం, డాక్టర్ బాల నారాయణరెడ్డి ఆసుపత్రిలో ఆదివారంనాడు ప్రొద్దుటూరుకు చెందిన హారిక ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు శుక్రవారం ముద్దనూరు బాలనారాయణ రెడ్డి ఆసుపత్రి ప్రముఖ వైద్యులు నవజ్యోత్ రెడ్డి ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎముకలు, కీళ్ళ ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ యం.రమేష్ పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్ ప్రత్యేక వైద్య నిపుణులు యం.నాగయ్య థైరాయిడ్, ఆయాసం, పక్షవాతం, గుండె జబ్బులు, ఊపిరితిత్తులు మొదలైన వైద్య పరీక్షలు చేయనున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### సీఎం చేతుల మీదుగా శాశ్వత సభ్యత్వం పొందిన కేకే చౌదరి



**చిట్వేలి, నవంబర్ 8, ప్రభాతవార్త:**
టిడిపి జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యంత్రి నారా చంద్రబాబు నాయుడు ని శుక్రవారం అమరావతి సచివాలయంలో కలిసి శాశ్వత సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్నట్లు చిట్వేలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కస్తూరి కోటేశ్వర చౌదరి తెలియపరిచారు. లక్ష రూపాయలను చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని పొందినట్లు ఈ సందర్భంగా కేకే చౌదరి తెలియపరిచారు. పార్టీ పురోగతికి ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. పార్టీ సభ్యత్వం స్వీకరించిన వారి శ్రేయస్సును గుర్తించి 2 లక్షలు ఉన్న ప్రమాద బీమాను 5 లక్షలకు పెంచిన ఘనత సీఎంకు దక్కుతుందని, ఏకైక పార్టీ టిడిపి అని కేకే చౌదరి అన్నారు.

### అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించిన మేఐహెల్ప్యూ ఫౌండేషన్

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబరు 8,ప్రభాతవార్త :**



స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో జ్యోతి (50) అనే మహిళ అనారోగ్యం చేత మరణించగా అంత్యక్రియలు చేయడానికి బంధువులు రాకపోవడంతో అంత్యక్రియలు చేయడానికి పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసడెంట్ మునీంద్రా, కృపా, అగ్ని, షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి,సుమన్ బాబు,సురేష్,శ్రీరామ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచి నవెవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా వారు కోరారు. 82972 53484, 9182244150.

### వార్డు సభ్యుడి చొరవతో మురికి కాలవ అనుసంధానం

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 8 ప్రభాతవార్త :**



ప్రొద్దుటూరు మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీలోని ఎర్రబల్లె కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాలువకు సైడ్ కాలువలు అనుసంధానం చేయకపోవడంతో సైడ్ కాలువలోనే మురుగునీరు రోడ్లపై పారుతూ సమస్యగా మారింది. ఈ సమస్యను వార్డు మెంబర్ సాబీర్ అధికారుల దృష్టికి తీసుకుని పోయి సైడ్ కాలువ అనుసంధానం చేయించి సమస్యను పరిష్కరించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు వర్షం వ్యక్తం చేశారు.

### కార్మికుల పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలి

**లక్కిరెడ్డిపల్లి, నవంబర్ 8 ; ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాల వాచ్మెన్ లా ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని ఏఐటియుసి మండల అధ్యక్షులు ఓబులేసు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల ఆయాలను గత ప్రభుత్వంలో ఉన్న వాళ్ళని పనిలో నుండి దిగిపోవాలని స్థానిక రాజకీయ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా బలవంతంగా పనిలో నుండి తొలగిసస్తున్నారని, ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు వర్తింప జేసి సామాజిక భద్రతా చట్టంలో భాగంగా పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు.నవంబర్ 10 న ఏలూరులో జరుగు ఆయాల రాష్ట్ర స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు ప్రమీల నాగమ్మ తదితరులు పాల్గొన్నారు




## పందిళ్ళపల్లిలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 08 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా,యువజ న క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ల సూచన మేరకు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని పందిళ్ళపల్లి గ్రామంలో మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్ మరియు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యనమల మదనమోహన్ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2024:26 సంవత్సరం గాను తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్ర మాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందాలని సభ్యత్వం వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను భారీగా ప్రజల చేత చేపించారు. అలాగే వంద రూపాయలు తో సభ్యత్వం తీసుకోవడం వలన 5 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చునని, వెనకబడిన కార్యకర్తల పిల్లలకు విద్యాపరంగా ఆర్థిక సాయం చేయడం, మరెన్నో ప్రయోజనాలు పొందవచ్చు అన్నారు. ఇప్పటికే రాయచోటి నియోజకవర్గంలో సభ్యత్వాలపరంగా లక్కిరెడ్డిపల్లి మండలం మొదటి స్థానంలో ఉండడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. మండలంలో ప్రతి ఒక్క ప్రజల చేత ప్రభుత్వ కార్యక్రమాలను నమోదు చేసి గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీని పటిష్టం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మూగి వెంకటరమణ, సుబ్బారెడ్డి, షేక్ ఖాజా, శ్రీనివాసరాజు, బోనాల ధన, భాస్కర్ రెడ్డి, అమానుల్లా, జయచంద్ర, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## భూఆక్రమణలపై చర్యలు తప్పవు



**గాలివీడు, నవంబర్ 8(ప్రభాతవార్త):**
మండలంలో ప్రభుత్వ భూఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని తహసీల్దార్ భాగ్యలతో హెచ్చరించారు. శుక్రవారం ఆమె తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ మండల కేంద్ర పరిధిలోని ప్రభుత్వ భూఆక్రమనలు ఫిర్యాదులపై పరిశీలించి విచారించి ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ భూముల్లో ఇప్పటికే హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని వీఆర్ఓలు పర్యవేక్షణలో ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కుషావతి నది సమీపంలోని సర్వే నెంబర్ 496 రెవెన్యూ రికార్డుల ప్రకారం వాగు పొరంబోకుగా ఉన్నదని ఆ స్థలాన్ని ఆక్రమించిన వారికి తొందరలోనే నోటీసులు అందజేస్తామన్నారు. సర్వే నెంబర్ 1055లో రాయచోటి-కదిరి ప్రధాన రహదారి పాత రోడ్డు స్థలం అన్నారు. ప్రభుత్వ వాగు పొరంబోకు భూఆక్రమణదారులకు రెవెన్యూ శాఖ తరపున ఎలాంటి ఎండార్స్‌మెంట్‌లు ఇవ్వలేదన్నారు. పట్టా భూముల సమస్యలను కూడా మా పరిధిలో పరిశీలించి విచారించి రైతుల సమస్యలు పరిష్కరిస్తామని మా పరిధి దాటితే ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీధర్‌రెడ్డి, ఆర్ఐ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికకు ప్రహారీగోడ నిర్మించండి

**గాలివీడు, నవంబర్ 8(ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని సలాదివాండ్లపల్లె వాసుల స్మశాన వాటికకు ప్రహారీగోడ నిర్మించాలని శుక్రవారం స్థానికులు ఎంపీడీఓ జవహర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్మశానవాటికకు ప్రహారీగోడ లేకపోవడం వల్ల మండల కేంద్రంలోని వ్యర్థాలను, ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన పనికిరాని మట్టి, రాళ్లను అక్కడ వేయడంతో స్మశానవాటిక కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రహారీగోడకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరుతున్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా



**గాలివీడు, నవంబర్ 8(ప్రభాతవార్త):**
సభ్యత్వ నమోదులో రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు, మంత్రి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డిల ఆదేశానుసారం మండలంలోని నూలివీడు గ్రామాన్ని ప్రథమస్థానంలో నిలపాలని తెలుగుదేశం పార్టీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతంరెడ్డి వెంకటశివారెడ్డి పిలుపునిచ్చారు. గ్రామంలో శనివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యకర్తకు భరోసా అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోని టీడీపీ కుటుంబసభ్యులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులందరూ కలిసి సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్‌కుమార్‌రెడ్డి, యోగాంజనేయులు, నవీన్, శేషాచలం, గయాజ్, మహబూబ్‌బాషా, చంద్ర తదితర గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సర్పంచ్‌లకు తెలియకుండా

# ఉపాధి పనులు చేపట్టవద్దు

**- అభివృద్ధిలో పుల్లంపేట టాప్ టెన్‌లో ఉంది**

**పుల్లంపేట, నవంబర్ 8 ప్రభాతవార్త:**
సర్పంచ్‌లకు తెలీకుండా ఉపాధి హామీ పథకంలో పనులు చేపట్టవద్దని సంబంధిత ఎపిఓను మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ముద్దా వెంకట సుబ్బారెడ్డి ఆదేశించారు. ఉపాధి సిబ్బంది గామాల్లోకి వెళ్ళి సర్పంచ్‌లను కలవకుండా నేరు గా పనులను నమోదు చేస్తున్నారని అలా చేయడం మంచిది కాదన్నారు. పుల్లంపేట మండలం అభివృద్ధిలో జిల్లాలో టాప్ టెన్‌లో ఉందంటూ దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మండలంలోని ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలన్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో అనధికార విద్యుత్తు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు అధికారికంగా కాకుండా ఇష్టమొచ్చిన రీతిలో ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి చేయడం జరిగిందని ఆయన సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు ఇంకా పలువురు పాల్గొన్నారు.



## టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

**ఎర్రగుంట్ల నవంబర్ 8 ప్రభాతవార్త**



ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలిలో టిప్పర్ ఢీకొని రాంచంద్రారెడ్డి (65) అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. శుక్రవారం పట్టణంలోని న్యూ కాలనీకి చెందిన ఎలక్ట్రికల్ రిటైర్డ్ ఉద్యోగి రామచంద్రారెడ్డి పనిమీద స్కూటర్లో నాలుగు రోడ్ల కూడలిలోకి వచ్చి పని బిగించుకుని ఇంటికి పోతుండగా వేగంగా టిప్పర్ వచ్చి ఢీకొనే రాంచంద్రారెడ్డి పై దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో రామచం ద్రారెడ్డి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసుల సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరేష్ బాబు తెలిపారు మృత దేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**చిన్నమండెం,నవంబర్ 08, ప్రభాత వార్త:**
మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు సుధా మాధురి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివ్య తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు మండల ప్రజాపరిషత్లో నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ, నిత్యవసర,గృహ నిర్మాణ, ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, పారిశుద్ధం, విద్య, మనబడి, నాడు నేడు, మంచినీటి, రహదారులు పశుసంవర్ధక, పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ, వెలుగు, డిఆర్డిఏ, విద్యుత్, జలవనరుల, రవాణా, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం, సిరి కల్చర్, ఆర్టికల్చర్, మండల స్థాయి మండల స్థాయిలో సమీక్షించడం జరుగుతుందన్నారు. కావున ఎంపిటిసి సభ్యులు సర్పంచులు జడ్పిటిసి సభ్యులు కోఆప్షన్ మండలస్థాయి, గ్రామస్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## వెంకట సుబ్బయ్య భౌతికకాయాన్ని సందర్శించిన టీడీపీ నాయకులు మౌర్యరెడ్డి

**సంబేపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:**
సంబేపల్లె మండలం నారాయణరెడ్డిగారిపల్లె మాజీ సర్పంచ్ వెంకట సుబ్బయ్య మృతి చెందడంతో ఆయన భౌతిక కాయాన్ని శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మేనల్లుడు టీడీపీ నాయకులు మౌర్యరెడ్డి సందర్శించారు. వెంకట సుబ్బయ్య పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొనేవారిని శుక్రవారంమృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ సందర్భంగా మౌర్యరెడ్డి వెంకట సుబ్బయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్మగ్లర్ అరెస్ట్-12 ఎర్రచందనం దుంగలు, ఒక కారు స్వాధీనం

**- ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి**



**సిద్దవటం, నవంబరు 8, ప్రభాతవార్త:**
సిద్దవటం రేంజ్, సిద్దవటం బీట్‌లోని బద్రి కోన అటవీ ప్రాంతంలో 12 ఎర్రచందనం దుంగలు కారును స్వాధీనం చేసుకొని, స్మగ్లర్ వెంకటేష్‌ను అదుపులోకి తీసుకున్నామని సిద్దవటం అటవీ క్షేత్రాధికారి కళావతి తెలిపారు. స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ తమకు అందిన సమాచారంతో తమ సిబ్బందితో గురువారం రాత్రి సిద్దవటం బీట్‌లోని బద్రి కోన అటవీ ప్రాంతంలో తనిఖీలు చేశామన్నారు. కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేసేందుకు కారులో దుంగలను లోడు చేస్తుండగా తమ సిబ్బందిని చూపి పారిపోయారని తెలిపారు. వారిని వెంబడించి దాడులు చేసి స్మగ్లర్ వెంకటేష్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. అక్కడ లభ్యమైన 12 ఎర్రచందనం దుంగలను, కారును స్వాధీనం చేసుకున్నామన్నారు. స్మగ్లర్‌ను విచారించగా వెంకటేష్ అని నెల్లూరు జిల్లా కలువాయి మండలం తిరుమలపాడు గ్రామమని తెలిపారన్నారు. బెంగళూరుకు చెందిన హయాజ్ నాకు కారుతో పాటు 8 మంది కూలీలను అప్పజెప్పి ఎర్రచందనం దుంగలు తీసుకురావాలని వెంకటేష్ విచారణలో తెలిపారన్నారు. పరారీ అయిన 8 మంది కూలీల కోసం తమ సిబ్బంది విస్తృత గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. పట్టుబడిన దుంగలు 274 కిలోలు ఉండగా వాటి విలువ రూ.76,120 ఉంటుందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి వెంకటేష్‌ను తిరుపతి కోర్టుకు హాజరు పరుస్తామని ఫారెస్ట్ రేంజ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఎఫ్‌బీవో పెంచలరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, ఏబీఓ హైమావతి, బేస్‌క్యాంప్ సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులను ఆదుకోవాలి


**వేంపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త ః**



అనాథ వృద్ధులను మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం వేంపల్లెలోని పాతగండిరోడ్డులో ఉన్న మదర్‌థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. మనం సంపాదించిన దానిలో కొంతమేర సేవా కార్యక్రమాలు చేయడం వల్ల మానసిక సంతృప్తి కలుగుతుందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ పాల్గొన్నారు.

## షామియాన నిర్వాహకుడు ఆత్మహత్య

**మదనపల్లె క్రైమ్ నవంబర్ 8 ప్రభాతవార్త :**



కుటుంబ సమస్యలతో షామియానా నిర్వాహకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం మదనపల్లె మండలంలో చోటుచేసుకుంది. తాలూకా సీఐ కళా వెంకటరమణ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండలం సిటిఎం గ్రామం, మిట్టపల్లికు చెందిన నారాయణ(55) సీటీఎంలో షామియానా సప్లయర్స్ నిర్వహించుకుంటున్నాడు. ఇతను కుటుంబ సమస్యల కారణంగా మనస్తాపం చెంది పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతన్ని మదనపల్లి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యులు చికిత్సలు కొనసాగిస్తుండగా మృతి చెందాడు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కళా వెంకటరమణ తెలిపారు.

### క్యాన్సర్ బాధితునికి

# 10 లక్షల సీఎం సహాయ నిధి

**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 8 ప్రభాతవార్త**
మండలంలోని మద్దిలేవుల రెడ్డివారిపల్లెకు చెందిన సందూరి హేమనాదు కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు కుటుంబ సభ్యులు క్యాన్సర్ బారిన పడిన వ్యక్తిని సరైన చికిత్స ఇప్పించలేక బాధపడేవారు ఈ విషయాన్ని రోడ్డు రవాణా యోజన క్రీడల శాఖ మంత్రి మంటుపల్లి రాంప్రసాద్ దృష్టికి తీసుకోగా మంత్రి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సీఎం సహాయ నిధి కింద పది లక్షల రూపాయలు బాధలకి మంజూరు చేయించారు దీంతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి చెక్కును క్యాన్సర్ బాధితుడికి అందరు హేమానాలకు అందజేశారు బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని వారు తెలియజేశారు

## శ్రీచైతన్య హైస్కూల్‌లో కలర్స్‌డే వేడుకలు



**వేంపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త ః**
వేంపల్లెలోని శ్రీచైతన్య హైస్కూల్ నందు శుక్రవారం కలర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రైమరీ విద్యార్థులు వివిధ రంగుల వేషధారణలో ప్రసంగిస్తూ, నృత్యాలు చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలను ప్రోత్సహించారు. చిన్నారుల సృజనాత్మకతను మెచ్చుకోవడం ద్వారా విద్యను ఆసక్తికరంగా అభివృద్ధి చేయడంలో ఇలాంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు.

## బాలల పరిరక్షణ అందరి బాధ్యత



**వేంపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త ః**
బాలల పరిరక్షణ అందరి బాధ్యత అని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో సునీత, లీగల్ ఆఫీసర్ సునీతరాజు అన్నారు. వేంపల్లెలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు బాలల పరిరక్షణ విభాగం, కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా బాలల న్యాయచట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, చైల్డ్ హెల్ప్‌లైన్ నంబరు 1098 గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజరు నాగరత్న, అంగన్వాడీ వర్కరు చేద్రవతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

### వేంపల్లెలో రోడ్డు పనులు పూర్తి చేయించండి

**వేంపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త ః**



ఏడాది కాలంగా వేంపల్లె ప్రధాన రహదారిలో రోడ్డు పనులు పూర్తి కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, త్వరితగతిన పూర్తి చేయించాలని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కోరారు. వేంపల్లెలో శుక్రవారం రోడ్లు, భవనాల శాఖ ఈఈ మాధవి, ఇతర అధికారులను ఆయన కలిసి మాట్లాడారు. వేంపల్లెలో రోడ్ల విస్తరణ, డ్రైనేజి పనులు అర్థాంతరంగా నిలిచిపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాజస్థాన్, డిల్లీ ప్రాంతాల్లో ఇసుక తుఫాన్లు వస్తుంటాయని, కానీ వేంపల్లెలో ప్రతి రోజు దుమ్ము తుఫానుతో స్థానికులు అగచాట్లు పడుతున్నారన్నారు. వేంపల్లె పంచాయతీ పరిధిలోని 3.8కిలోమీటర్ల పొడవుతో రోడ్ల విస్తరణ, డ్రైనేజి పనులు మంజూరు కావడం, వీటికి బిల్లులు రాని కారణంగా కాంట్రాక్టరు పనులు నిలుపుదల చేశారన్నారు. ఇటీవలే బిల్లులు కూడా మంజూరయ్యాయని, కానీ పనులు పున:ప్రారంభం కాలేదన్నారు. ఈ విషయమై దృష్టి సారించి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



**పీలేరు, నవంబరు 08 ప్రభాతవార్తః**
జిల్లా విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ప్రజలకు మరెన్నోన్న మెరుగైన సేవలు అందించాని ప్రజా సంఘాల నాయకులన్నారు. అన్నమయ్య జిల్లా విజిలెన్సు మానిటరింగ్ కమిటీలో సభ్యులుగా నియమితులైన పీలేరుకు చెందిన బాస్ జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు , ప్రకతి వ్యవసాయ నిపుణులు షేక్ బోదేషావలిలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బాస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి బుధవారం జారీచేసిన డీవీఎంసీ ఉత్తర్వుల్లో వీరందరికి స్థానం కల్పించడంతో హర్షిస్తూ వారిని పూలమాలలతో, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంఒల పీలేరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మల్లెల జాకీర్ హుస్సేన్, ప్రజా సంఘాల నాయకులు పఠాన్ మౌఅ, అమీర్, ధరణికుమార్, కష్ణయ్య, రవీంద్ర, మహేష్‌యాదవ్,హరినాయక్, నాగరాజు, సుధారాణి, భాస్కర్, ఎర్రబల్లి మల్లికార్జున, హరినాథ, షాహిన్‌షా, బుజ్జు, గురవయ్య, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**పీలేరు, నవంబరు 08 ప్రభాతవార్తః**
మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమతతేజ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పీలేరు పట్టణంలో మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరిస్తూ కార్యక్రమాలు చేపడుతున్న విషయం విధితమే అందులో భాగంగా నేడు పీలేరు పట్టణంలోని స్థానిక ఏవీఆర్ పాఠశాల ఆవరనంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్‌యుఐ ఇన్‌చార్జి రాజీవ్‌గాంధీ పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజీవ్‌గాంధీ మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అదేవిధంగా పీలేరులో మత్తు పదార్థాల కారణంగా ఇద్దరు విద్యార్థులు మరణించడం చాలా బాధాకరమని వారి మతి పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి ముమ్ముందు ఏ విద్యార్థి బలి కాకూడదని కోరుకున్నారు. ఎన్ఎస్‌యుఐ తలపెట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచార కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనిమత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలను గ్రహించి వారి చట్టుపక్కల వారికి కూడా ఈ మత్తు పదార్థాలపై అవగామన కల్పించాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ మాట్లాడుతూ మత్తు పదార్థాల వ్యతిరేక ప్రచార కార్యక్రమంలో మాకు తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలియజేవారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండి వారి భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దు కోవాలనికోరుతున్నారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ తెలిసి తెలియని వయస్సులో మత్తు పదార్థాలు అలవాటు పడి విద్యార్థులు వారి బంగార భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలియజేశారు. రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సాయిసంపత్‌కుమార్ విద్యార్తుల చేత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేపించారు. సమావేశం అనంతరం పట్టణంలోని అంబేద్కర్ కూడదలి నుంచి గాంధీ కూడలి వరకు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీ కూడలి నందు మానవహారంగా నిలిచి ర్యాల ముగించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు అఖిల్, ఢిల్లీబాబు, శివ, లోకేష్ పాల్గొన్నారు.



## దివ్యాంగ దంపతులకు జీవనోపాధి చూపండి

- ప్రభుత్వానికి మొరపెట్టుకున్న దివ్యాంగ జంట

**తంబళ్లపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:**



ఓ దివ్యాంగ (మూగ) నిరుద్యోగ దంపతుల జంట చదువుకొని తమ కాళ్లపై తాము నిలబడాలని ఆర్థిక స్తోమత లేని ఎంతో మందికి దారి చూపిన మంచి ప్రభుత్వం ఈ పేద దివ్యాంగ దంపతులకు బతుకుదెరువు చూపించాలని జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా మంత్రి సీఎంకు వినతిపత్రాలు పంపిస్తున్నట్లు ఆ దివ్యాంగ జంట విలేకరులకు తెలిపారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మండలం పంచాలమర్రి పంచాయతీ చెరువు ముందర మేకలవారిపల్లెకు చెందిన రామిగాని జయరామిరెడ్డి కుమారుడు వెంకట సుబ్బారెడ్డి చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలం సీడీ గుంట పంచాయతీ వెజ్ పల్లెకు చెందిన కామసాని లక్ష్మణరెడ్డి కుమార్తె శారద ఇరువురు దివ్యాంగులు. వీరిరువురి కుటుంబాల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కావడంతో తిరుపతి మూగ పాఠశాలలో కష్టపడి చదివి మంచి మార్కులతో వెంకట సుబ్బారెడ్డి డిగ్రీ పూర్తి చేశాడు. శారద ఇంటర్ పూర్తి చేసుకున్నారు. 2024 జనవరి 12న రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో తల్లిదండ్రులను పోషించుకోవాలనే పట్టుదలతో జీవనోపాధి కోసం అన్వేషణ చేపట్టారు. పరిస్థితులు అనుకూలించకపోవడంతో తమను ప్రభుత్వం ఆదుకోవాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్‌తో పాటు, మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

## బ్రోసిల్ల వ్యాధిని నిర్మూలించాలి



**చిన్నమండెం, నవంబర్ 08, ప్రభాత వార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమర్ధ శాఖ వారు ప్రతి సంవత్సరం బ్రుసిల్ల వ్యాధి నియంత్రణ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం వారి సహకారంతో నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా సిరో ఏపీ డయాలజీ విభాగపు సహాయ సంచాలకులు వి బి ఆర్ ఐ డాక్టర్ ఎన్ తనూజ నేతృత్వంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె గుణశేఖర్ పిల్లై, రాయచోటి ఉపసంచాలకులు డి. మాల కొండయ్య, కడప వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి రాజశేఖర్, స్థానిక సహాయ సంచాలకులు డాక్టర్ టి శ్రీధర్ రెడ్డి, పశువైద్యాధికారులు మాధవి, గణేష్, రవికుమార్, సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రోసిల్ల వ్యాధిని సమూలంగా నిర్మించాలని, ఈ వ్యాధి నియంత్రణ 4 నుండి 8 నెలల వయసు గల పేయ దూడలకు టీకా ఇస్తారు. ఈ టీకా ఇచ్చిన 21 నుండి 60 రోజులలోపు సిరం నమూనాలను సేకరించాలి. ఈ విధంగా సేకరించిన శిరం నమూనాలను బెంగళూరులోని నివేది ఇనిస్టిట్యూట్ కు శిరో కన్వర్షన్ కోసం విజయవాడలోనే విఆర్ఐ ద్వారా పంపిస్తారు. ఈ శిరం ఏ గ్రామం నుండి ఎన్ని నమూనాలను స్వీకరించాలో బెంగుళూరులోని ఇన్స్టిట్యూట్ నిర్ణయిస్తుందన్నారు. అవసరమైన పరీక్షలు చేసి గ్రామాల వారీగా జిల్లాల వారీగా మనకి పంపుతారన్నారు. ఈ పరీక్షల్లో ఎవరికి ఎక్కువ శిరో కన్వర్షన్ ఫలితాలు వస్తాయో వారు వ్యాక్సిన్ బాగా వేశారని తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో టెక్నికల్, సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**రాయచోటి, నవంబరు 8, ప్రభాతవార్త:**

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో శుక్రవారం లండన్ నివాసస్తులు ఎం.లోకనాథ్‌రెడ్డి ఆర్థిక సాయంతో చిత్తూరు రోడ్డు మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత లండన్ నివాసి లోకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే చిత్తూరు రోడ్డు, మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ షేక్ మహ్మద్, డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ వి.హరీష్, చంద్రస్వామి, నందిని ట్రావెల్స్ వినోద్‌కుమార్ నాయక్ పాల్గొన్నారు.

## పట్టణాభివృద్దే ధ్యేయం

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త :**

పట్టణాభివృద్దే ధ్యేయమంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 14వ వార్డు హెచ్‌పి గ్యాస్ ముందర సిసిరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ప్రజా అవసరాల మేరకు రోడ్లు, డ్రైనేజి నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గుంతల మరమ్మత్తులకు, ఎన్ఆర్ఈజిఎస్ కింద నియోజకవర్గంలో రూ.6కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వార్డుల్లోల్లో ప్రజలు విన్నవించిన మేరకు మున్సిపల్ జనరల్ ఫండ్ కింద అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు పట్టణాభివృద్ధికి మున్సిపల్ నిదులు వెచ్చించడం జరుగుతుందన్నారు. ప్రజాభివృద్దే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా స్పందనలో ప్రజలు విన్నవించిన సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం, నీటి ఎద్దడి, వీధిదీపాల మరమ్మత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, టిడిపి నాయకులు నాగూర్‌వలి(షోయాబ్‌శీన), మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి, నందిని, మున్సిపల్ డిఈ, ఏఈ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సిసిరోడ్డు నిర్మాణానికి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

## విద్యార్థులకు స్వీయా క్రమశిక్షణే అవసరం

**కురబలకోట, నవంబర్ 8 ప్రభాతవార్త :**

విద్యార్థులకు స్వీయా క్రమశిక్షణే విజయానికి మూల స్థంభంలాంటిదని జేఎన్‌టియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్ సుదర్శన్‌రావు అన్నారు. శుక్రవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో సామర్థ్యం సవాళ్లను అధిగమించడంతో ఈ లక్ష్యాలకు చేరువు అవుతారని అన్నారు. ఎంపిక చేసుకొన్న కోర్సులు చాలా ముఖ్యమని అంతేకాకుండా ఎంచుకొన్న కళాశాలలు కూడా అంతే ముఖ్యమన్నారు. ఎంతోమంది విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ రాలేదని బాదపడుతుంటారని ఇప్పుడు మల్టి డిసిపినలరీ ఇంజనీరింగ్ విద్య ఎంతో గుర్తించుకోవానలన్నారు. భవిష్యత్తు మల్టి డిసిపిలనరీ విద్యదే అన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరికి మంచి విజన్ ఉందని తెలిపారు. విద్యార్థులు సాఫ్ట స్కిల్స్‌పై దృష్టి సారించాలన్నారు. కరస్పాండెంట్ విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వృదా చేసుకోకుండా ఉన్నత శిఖరాలను అదిరోహించేందుకు కృషి చేయాలన్నారు. నూతన ఆలోచనలతో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తొందని తెలిపారు. ఎన్నో పరిశ్రమలు విశ్వవిద్యాలయాలు ఇంటర్న్‌షిప్‌ల అవకాశాలు మెప్పిస్తున్నాయని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. జ్యోతి ప్రజ్వళనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు నిర్వమించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్‌ఆర్ అకాడమి ఛైర్మెన్ ఎన్.ద్వారకనాథ్, ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రమోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించడంతో మరిన్ని పథకాలు

ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డి

**నిమ్మనపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త:**

ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించడంతో మరిన్ని సౌకర్యాలు మండలానికి అందుతాయని ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మద్యాహ్నం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి నరసింహులు అధ్యక్షతన మండల సమావేశం ప్రారంభమైంది. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు షాజహాన్‌బాషా ఆదేశాలతో రూ.70లక్షలతో వివిధ పనుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం నూతనంగా ఫించన్లు సిఫారసు చేస్తుందని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించడంతో మండల వాసులు వలసలు వెళ్లకుండా ఉపాధిహామీ ద్వారా ప్రభుత్వం పనిదినాలను కూడా పెంచడం జరుగుతుందని ఆయన అన్నారు. రీసర్వే ప్రాంతాల్లో రెవెన్యూ సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తహశీల్దార్ ధనాంజనేయులు అన్నారు. మండలంలోని రాచవేటివారిపల్లె సర్పంచ్ సుబ్రమణ్యం మండల సమావేశంలో లేవనెత్తిన శ్మశాన వాటిక గురించి సత్వరమే చర్యలు తీసుకొంటామన్నారు. రాబోయే వేసవిలో మంచినీటి ఎద్దడిని ఇప్పటి నుంచే ప్రతిపాదనలు తయారుచేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చక్రవర్తి అన్నారు. ఉపాధిహామీ పథకంలో మరిన్ని పనులు గ్రామీణులు చేసుకోవాలని ఏఓ రమేష్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి డ్వాక్రామహిళను లక్షాధికారి చేయాలని పలు పథకాలను అమలు చేసేందుకు తమవంతు కృషిచేస్తున్నామని ఏపిఎం మురళీ అన్నారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఈనెల 14నుంచి ప్రత్యేక శిబిరాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు వైద్యాధికారి రమేష్‌బాబు తెలిపారు. పందిటిసేద్యంపై హార్టికల్చర్ అధికారి ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రమేష్, విద్యుత్‌శాఖ ఏఈ నాగరాజు, ఎంఈఓ నారాయణ, ఆర్‌ఐ అనంతలక్ష్మి, గ్రామ సచివాలయ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## విద్యుత్ అంతరాలపై ప్రత్యేక దృష్టిసారించాలి



**కాశినాయన ,నవంబర్ 8 (ప్రభాతవార్త):**

విద్యుత్ అంతరాయాలను జీరో చేసేందుకు ప్రత్యేక దృష్టిసారించాలని విద్యుత్‌శాఖ అధికారి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.రమణ పేర్కొన్నారు. ముందుగా ఆయన బి.కోడూరు మండలంలోని 33/11కేవి పాయలకుంట్ల సబ్‌స్టేషన్, తదితర ప్రాంతాలలోని ట్రాన్స్‌ఫార్మర్ల, లైన్లనుక్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే పోరుమామిళ్ల విద్యుత్ సబ్ డివిజన్ పరిదిలోని పోరుమామిళ్ల, కాశినాయన, బి.కోడూరు, కలసపాడు మండలాల అధికారులు మరియు సిబ్బందితో విద్యుత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పగటిపూట వీధిలైట్లు వెలగకుండా తగు చర్యలు తీసుకుని విద్యుత్ వృధాను అరికట్టాలన్నారు. వినియోగదారులతో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించి సంస్థపై వారి సంతృప్తికర స్థాయిని పెంచే విధంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని ఆదేశించారు. వినియోగదారుడు తమ విద్యుత్ సమస్యలపై వచ్చినపుడు క్షేత్రస్థాయిలో సిబ్బంది, అధికారులు వారితో మమేకమై మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి విద్యుత్ సమస్యలను సావధానంగా విని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణికృష్ణ, పోరుమామిళ్ల డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిచంద్ర, ఏఈలు, జేఈలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షిస్తాం

:బీజేపీ నాయకులు పెద్దిరెడ్డి సతీష్‌రెడ్డి

**బద్వేలు అర్బన్ ,నవంబర్ 8 (ప్రభాతవార్త):**



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచిస్తుంటారని, అయితే మొక్కలు నాటడంతోనే మన పని అయిపోయిందని సరిపెట్టుకుంటారని, తాను అందుకు భిన్నంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకుని ఆచరణ చేసి చూపించడం జరుగుతుందని బీజేపీ నాయకులు పెద్దిరెడ్డి సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మొక్కలు సంరక్షించే విధానం తానేదే గొప్పగా చెప్పుకోవడం లేదని, చాలా వరకు అనేక మంది మొక్కలు నాటడంతోనే తమ లక్ష్యం పూర్తయిందని అనుకుంటారని, కానీ వాటిని సంరక్షించినపుడే మనం నాటిన చేపట్టిన కార్యక్రమానికి పూర్తి న్యాయం చేసినవారమవుతామన్నారు. వృక్షోరక్షతి రక్షిత: కార్యక్రమంలో భాగంగా తాను 10వేల మొక్కలు నాటేందుకు సిద్దమయ్యానని, ఇందులో భాగంగా గత కొన్ని నెలలనుంచి ఇప్పటి వరకు సుమారు వెయ్యి మొక్కలు నాటడం జరిగిందన్నారు. అలాగే ఆ మొక్కలను సంరక్షించేందుకు వాటికి పాదులు తీయడం,ఎరువులు వేయడం, నీటిని అందించడం లాంటివి చేయడం జరుగుతోందన్నారు. వీటిని సంరక్షిస్తూనే మరికొన్నిమొక్కలు నాటి వాటి పోషణకు కృషిచేస్తామన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. భావితరాలకు మనం ఏదైనా సంపద ఇచ్చామంటే అది మంచి ఆక్సిజన్ మాత్రమేనన్నారు. ఇప్పటికే పెరిగిన వాహనాల కారణంగా వాతావరణ కాలుష్యం పెరిగి పలువురు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, కావున మొక్కలు నాటడం ద్వారా అవి కార్బండయాక్సైడ్ పీల్చుకుని స్వచ్చమైన ఆక్సిజన్‌ను అందిస్తాయని తద్వారా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చన్నారు. కావున ప్రతిఒక్కరూ మొక్కలు నాటడంతో సరిపెట్టుకోకుండా వాటిని సంరక్షించి తమ బాధ్యతను పరిపూర్ణం చేసుకోవాలని ఆకాంక్షించారు.

## ముగ్గురు పేకాటరాయుళ్లు అరెస్టు

**బ్రహ్మంగారిమఠం ,నవంబర్ 8 (ప్రభాతవార్త):**

మండలంలోని మల్లెగుడిపాడు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం వారికి వచ్చిన సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడిచేసి ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 5210 నగదు స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు.





## ఆసరా కోల్పోయిన అన్నదాన వృద్దులకు చేయూత



**బద్వేలు అర్బన్ ,నవంబర్ 8 (ప్రభాతవార్త):**

పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో ఉండే ఆనందనిలయం నిరాశ్రయుల వసతిగృహంలో ఆసరా కోల్పోయిన అన్నదాన వృద్దులకు గత 10 సంవత్సరాలుగా ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడ్ పార్ట్‌నర్, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సతీమణి వసంతలక్ష్మి కుటుంబ సభ్యులు చేయూతనివ్వడం సంతోషకరమని ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ వారికి ఆశ్రమం తరపున ప్రత్యేక దన్యవాధాలు తెలిపారు. ఆసరా కోల్పోయిన అనాథవృద్దులకు శుక్రవారం అల్పాహారం, పండ్లు, స్వీట్లు, తినుబండారాలను శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్ట్‌నర్ పత్తిరాజాగారి క్రిష్ణమూర్తి పబ్బతి సత్యనారాయణ, హజరత్, మెంటా ప్రసాద్, చిందుకూరు సుధాకర్, కొప్పరపు సురేష్, చెన్నంపల్లె ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పబ్బతి చక్రపాణి, ప్రముఖ వ్యాపార వేత్త పబ్బతి సత్యనారాయణ చేతుల మీదుగా పలువురు అనాథవృద్దులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో నిరాశ్రయుల వసతిగృహంలో అనేక రకాలుగా ఆసరాల కోల్పోయిన వృద్దులను దృష్టిలో పెట్టుకుని గత 10 సంవత్సరాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

శ్రీవారికి విశేష పూజలు : పట్టణంలోని సిద్దవటం రోడ్డులోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి ఆలయలలో కార్తీక మాసం పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సతీమణి వసంతలక్ష్మి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆలయంలో ఆన్‌లైన్ క్యూఆర్ కోడ్ సేవలు

**బ్రహ్మంగారిమఠం, నవంబర్ 8 (ప్రభాతవార్త):**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు భక్తుల సౌకర్యార్థం మఠంలో జరిగే నిత్యాన్నదానానికి వివిధ శాశ్వత పూజలు మరియు అభివృద్ధి పనులకు విరాళాలను శాశ్వత చందాల చెల్లింపులను ఆన్‌లైన్ చెల్లింపులలో భాగంగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా విరాళాలు, చందాలు చెల్లింపులు చెల్లించుకోవచ్చని ఆలయ ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ, ఆలయ మేనేజర్ ఈశ్వరయ్యాచారి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో నూతన క్యూఆర్ కోడ్ ఛాయాచిత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి మఠంనకు విరాళము చెల్లింపులను సులభతరం చేయడం కోసం ఈ పద్ధతిని ప్రవేశపెట్టామన్నారు. అంతేకాకుండా బ్యాంక్ అకౌంట్ ద్వారా బ్రాంచ్‌కి చెల్లించవచ్చని వివరాలకు 9502986023 నంబరును సంప్రదించాలన్నారు.

## క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**కాశినాయన, నవంబర్ 8 (ప్రభాతవార్త):**



మ ఒడలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం ఏఎన్ఎం, సూపర్‌వైజర్‌లకు క్యాన్సర్‌పై వైద్యాధికారిణి పుష్ప ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు ఇందులో భాగంగా గ్రామాలలో ఇల్లిల్లు తిరిగి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయాలని సూచించారు. ఏవైనా అనుమానిత కేసులు ఉన్నట్లయితే పీహెచ్‌సీలకు పంపాలని సూచించారు. క్యాన్సర్‌పై విజయం సాధించాలంటే స్క్రీనింగ్‌తోనే సాధ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూక్యాన్సర్ గురించి తెలుసుకుని ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ ర్యాలీలో సూపర్‌వైజర్‌లు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఏహెచ్‌ప, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను అవమానపరిచే పదజాలం ఇ-మెయిల్‌లో వాడినా కేసే

(ముంబై హైకోర్టు)

**బద్వేలు లీగల్, నవంబరు 08 ప్రభాతవార్త :**

మహిళల గౌరవానికి భంగం కలిగించే, మహిళలను అవమానించే పదాలను ఇ-మెయిల్ సందేశంలోను లేదా సోషల్ మీడియా సందేశాలలో వాడినా వారిపై ఐపిసి-509 సెక్షన్ ప్రకారం కేసు పెట్టడం సబబేనని ముంబై హైకోర్టు స్పష్టం చేసింది. మహిళలను అవమానపరిచే పదాలను ఉచ్చరించినా, వారిపై కేసు దాఖలుకు ఐపిసి-509వ సెక్షన్ వీలు కల్పిస్తుందని, నోటి మాట ద్వారా వాడే పదాలకు మాత్రమే తప్ప ఇ-మెయిల్, సామాజిక మాధ్యమాలలోని వ్రాతపూర్వక పోస్టులకు ఈ సెక్షన్ వర్తించబోదని స్పష్టం చేస్తూ తనపై క్రిమినల్ కేసు రద్దు చేయాలని కోరుతూ ఓ వ్యక్తి పెట్టుకున్న పిటీషన్‌ను ముంబై అత్యున్నత న్యాయస్థానం త్రోసిపుచ్చుతూ ఈ తీర్పును వెలువరించింది (జోసఫ్ పాల్ డిసోజా ఎదిరి స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర క్రిమినల్ డబ్ల్యుపి నెం.3480 ఆఫ్ 2011).

## మహా సత్సంగ్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించిన మెట్టుపల్లె రామచంద్రారెడ్డి

**ప్రొద్దుటూరు నవంబర్ 8 ప్రభాతవార్త:**



ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ ఈనెల 13న బుధవారం విజయవాడకు విచ్చేయుచున్న సందర్భముగా సాయంత్రం 6 గంటలకి బబ్బురి గ్రౌండ్స్ పున్నమి ఘాటు ప్రక్కన, భవానిపురం నందు జరుగుతున్న మహా సత్సంగ్‌కు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ను ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఏపీ రాష్ట్ర అపెక్స్ మెంబర్ మెట్టుపల్లి రామచంద్రారెడ్డి శుక్రవారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అపెక్స్ మెంబర్ మెట్టుపల్లి రామచంద్రారెడ్డి సతీమణి అనురాధ, స్వామి నిర్మలానంద, ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకులు శ్రీనివాస రాజు, దుర్గా, ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకులు రామ కృష్ణారెడ్డిలు అమరావతి రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబును నేరుగా కలిసి మహా సత్సంగ్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## స్టేట్ లెవెల్ రైఫిల్ షూటింగ్లో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 8 ప్రభాతవార్త :**



స్థానిక శ్రీ చైతన్య స్కూల్ రాజేశ్వరి కాలనీలో పదవ తరగతి చదువుతున్న షైక్ మహమ్మద్ ఉబైద్ అక్టోబర్ 2024 లో జరిగిన టువంటి అండర్ 17 కేటగిరీలో స్టేట్ లెవెల్ రైఫిల్ షూటింగు క్యాంపటేషన్ నందు బంగారు పథకం సాధించి డిసెంబర్ నెలలో జరుగబోవు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని శ్రీ చైతన్య స్కూల్ ఏజిఎం నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కచ్చితంగా ఒలింపిక్స్ లో సెలెక్ట్ అయ్యి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తాడని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు .రైఫిల్ షూ టింగ్ క్రీడల్లో ప్రావీణ్యం పొంది మూడేళ్లలో 9 స్వర్ణ పథకాలు సాధించాడని తెలియజేశారు. ఈ అభినందన సభలో కోఆర్డినేటర్ మురళి, ప్రిన్సిపల్ వినోద్ కుమార్, ఇన్చార్జ్ విశ్వనాధ్ పాల్గొని అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు ఆడియో మెట్రేషన్ పరీక్షలు

**కడప లీగల్, నవంబరు 8, ప్రభాతవార్త:**

న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి సూచనల మేరకు సి.కె.దిన్నె మండలం ప్రకాశంపల్లెలో గల ఆశా నిలయం ప్రత్యేక పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ నల్సా వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015, నల్సా మానసిక అనారోగ్యం మరియు మూనసిక వికలాంగులకు చట్టపరమైన సేవలు పథకం 2015 మరియు జాతీయ న్యాయసేవాధికార సంస్థ నల్సా వారి విభిన్న ప్రతిభావంతుల పిల్లల కోసం న్యాయ సేవలు పథకం 2021లను వివరించారు. విభిన్న ప్రతిభా వంతులకు సంబంధించిన శాఖల వారు, వైద్యశాఖ వవారు స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. వైద్యాధికారులతో ఆడియో మెట్రేషన్ టెస్టులు నిర్వహించారు. జడ్జీ 8 మంది ప్రత్యేక పిల్లలకు హియరింగ్ మిషన్స్ అందజేయడం జరిగింది. అనంతరం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. పిల్లలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ జడ్జీలు నందిని, ఖాజా మొయినుద్దీన్, అనిల్‌కుమార్ నాయక్, ఆశా ప్రియ, అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏ బుల్డ్ అండ్ సీనియర్ సిటిజన్ ఆర్‌వీ కృష్ణ కిశోర్, వైద్యాధికారి డా.సునీత, ఆడియాలజిస్ట్ అండ్ స్పీచ్ తెరపిస్ట్ శ్రీలేఖ, ఆశా నిలయం స్పెషల్ స్కూలు హెడ్‌మిస్ సిస్టర్ డోలి మాథ్యూస్, వైద్యశాఖ సిబ్బంది, టీచర్లు, ఆశా నిలయం ప్రత్యేక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వార్త



రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా
రామాపురం, రాయచోటి అర్బన్,
రాయచోటి రూరల్, బి.కొత్తకోట,
పి.టిఎం.,
వాయల్పాడు, కలకడ

కడప జిల్లా
మైలవరం, మైదుకూరు రూరల్,
కలసపాడు, పోరుమామిళ్ల,
జమ్మలమడుగు రూరల్‌న

మీ పూర్తి బయోడేటాతో
9వ తేది శనివారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086